# కర్నూలు | నంద్యాల వార్త

27 జనవరి, 2025 | సోమవారం | పేజీలు 4


## ప్రభుత్వ అధికారులు భాద్యతగా ప్రజలకు సేవలందించాలి : సబ్ కలెక్టర్

**ఆదోని/ఆదోని అర్బన్, జనవరి 26, ప్రభాతవార్త**

ప్రభుత్వ అధికారులు భాద్యతగా ప్రజలకు సేవలందించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి వసుంధర, తహశీల్దార్ శివరాముడు, ఉప తహశీల్దార్లు గుండాల నాయక్, కౌసర భాను, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణుసూర్య, కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాయలంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ హేమలత జెండాను ఆవిష్కరించారు.

**అమరావతినగర్‌లో :** పట్టణంలోని అమరావతి నగర్ 35వ వార్డులోని ఎలిమెంటరీ హైస్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ హాజర య్యారు. హెచ్ఎం వెంకట సుబ్బారెడ్డి జెండావిష్కరణ చేసి జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో శివజ్యోతి, విజయభాస్కర్, పరుదున్నీషా, వేణుమాధవ్, ప్రసన్నకుమారి, రావకృష్ణాచారి, నాగార్జున, షబ్బీర్ హుస్సేన్, విజయ్‌మోహన్, ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం శ్రీరాములు, చక్రపాణి, శ్రీకాంతమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్లు గీత, మధు, రియాజ్ అహ్మద్‌తో పాటు బిజెపి నాయకులు వెల్లాల మధుసూదన శర్మ, మాభాషా, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్ట్స్ కళాశాలలో కళాశాల చైర్మన్ విట్టా సతీష్ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ మురళీమోహన్, యాజమాన్య సభ్యులు సనత్ కుమార్, సత్యనారాయణరెడ్డి, ప్రశాంత్ గాంధీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మిల్టన్ స్కూల్‌లో :** మిల్టన్ స్కూల్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సిహెచ్ రమేష్‌బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను విద్యార్థులకు వివరించారు.



## స్వాతంత్ర సమరయోధ కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :**

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధ వారసులకు ఘన సన్మానం చేయడంతో వారు చేసిన త్యాగాలను తలుచు కోవడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ పరడే మైదానంలో 76వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని జెండా వందనం అనంతరం స్వాతం త్రంలో పాలు పంచుకున్న స్వాతంత్ర సమరయోధుల వారసులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానం చేశారు. సన్మానం పొందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యుల వివరాలు: 1. గుర్రం జైపాల్ రెడ్డి 2. సర్దార్ బుచ్చిబాబు, 3. జి.సుబ్బమ్మ 4. శ్రీమతి ఎం.సి.ఎంకమ్మ, 5. ఎస్.డి.నాగేంద్ర ప్రసాద్, 6. డి.రాధాకృష్ణ మూర్తి, 7. ఎస్.ఐ.భాష బియబాని, 8. కల్నల్ ఐఎస్.సయిూద్, 9. కథం తుక్క చంద్రకాంత్, వీరిని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఇంఛార్జి జిల్లా ఎస్పీ హుస్సేన్ పీరా దుశాలువ మరియు పూలమాలతో సన్మానించారు.

## ప్రొబిహిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్‌కు ప్రశంస పత్రం

**కర్నూలు హాస్పిటల్, జనవరి 26, ప్రభాతవార్త:**

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ కె చంద్రహాస్‌కు కమిషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ విజయవాడ వారు ప్రశంస పత్రం అందజేశారు. ఈసందరర్భంగా పలువురు ఎక్సైజ్ అధికారులు ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్‌ను అభినందించారు.



# అభివృద్ధే లక్ష్యం..!



- ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు భారీగా వచ్చిన స్థానికులు
- ఆకట్టుకున్న ప్రభుత్వవిభాగాల శకటాలు
- అలరించిన విద్యార్థుల విన్యాసాలు
- అవార్డులతో ఆనందోత్సవాల్లో ఉద్యోగులు



జిల్లాను అభివృద్ధి పథంలో .. ముందుకు నడిపించేందుకు కృతనిశ్చయంతో ముందుకు సాగు తున్నామని కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష తెలిపారు. ఖచ్చితమైన లక్ష్యాలతో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :**

స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఆదివారం ఉదయం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. మొదట జండా ఆవిష్కరణ చేశారు. తర్వాత పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ ను రూపొందించింది. అదే విధంగా కర్నూలు జిల్లా విజన్ ప్లాన్ ను కూడ రూపొందించుకుని, అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.. జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో స్థూల ఉత్పత్తి విలువ 202223 లో రూ.47,514 కోట్లుగా నమోదు కాగా, 202829 సంవత్సరం నాటికి రూ.1,07,782 కోట్లకు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అదే విధంగా 202223 లో తలసరి ఆదాయం రూ.1,74,932 లు కాగా 202829 సంవత్సరం నాటికి రూ.3,90,411 లకు పెంచేందుకు విజన్ ప్లాన్ రూపొందించుకున్నాం. ఈ నేపథ్యంలో వంద రోజులు, ఏడాది, 5 ఏళ్ల లక్ష్యాలతో జిల్లాలో సమగ్రాభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. గత ఏడాది జూన్ నుండి డిసెంబర్ వరకు 40 జాబ్ మేళాలు నిర్వహించి 878 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించడం జరిగింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో స్కిల్ సెంటర్, స్కిల్ హబ్ లు, స్కిల్ కాలేజీల ద్వారా అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా కంప్యూటర్ రిలేటెడ్ కోర్సుల్లో 3205 మందికి 3 నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి నైపుణ్యాలను ఇవ్వడం జరిగింది. మరో 827 మంది ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. నిరంతరం జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ, మార్గదర్శనం చేస్తున్న రాష్ట్ర జలవనరుల శాఖ మరియు జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడుకు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రివర్యులు టి.జి.భరత్ కు అదే విధంగా జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న పార్లమెంట్ సభ్యులకు, శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, జిల్లా పరిషత్ చైర్మన్కు, నగర మేయర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లకు, ఇతర ప్రజా ప్రతినిధులకు నా ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజలకు న్యాయ సేవలందిస్తున్న జిల్లా జడ్జి గారికి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న డిఐజి గారికి మరియు జిల్లా ఎస్పీ గారికి, జిల్లా అధికారులు, వారి సిబ్బందికి, స్వచ్ఛంద సేవా సంస్థలకు, పాత్రికేయులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించడంలో జిల్లా యంత్రాంగానికి తోడ్పాటును అందించి మన కర్నూలు జిల్లాను సుసంపన్నమైన జిల్లాగా, అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని విజ్ఞప్తి చేశారు.


2లో

## శ్రీశైలంలో ఘనంగా.. గనతంత్ర వేడుకలు

**శ్రీశైలం ప్రాజెక్టు, జనవరి26, ప్రబాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు 76వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు దేవస్థానం పరిపాలన భవన ప్రాంగణంలో శ్రీశైలదేవస్థానం కార్య నిర్వహాణాదికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణ పతిపూజ నిర్వహించారు. తదుపరి జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటంకు పూలమాల వేసి నివాళలు అర్పించారు. తదుపరి ఈఓకు పోలిస్ గౌరవ వందనం చేసారు. జాతియగీతం అలపాన అనంతరం మువ్వనల జెండా పతాకావిస్కరణను ఈఓ గావించారు. ఘనతంత్ర దినోత్సవ వేడకలను గురించి ఆలయ ఈఓ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు. అదే విధంగా సుండిపెంట, శ్రీశైలంలో ఒకటవ, రెండవ పట్టణ ఠాణాలో జాతియ జెండాను సర్కిల్ ఇన్స్‌పేక్టర్లు, ప్రసాదరావు, చంద్రబాబు, ఎస్.ఐ సుబ్బారెడ్డిలు ఎగురవేశారు. కాలనీలోని జలవనరులశా, ఐటిడిఏ, ఎపిజెన్‌కో, అటవీశాఖ, అగ్నిమాపకశాఖ, కాలేజిలు, స్కూల్లు, బ్యాంకులు, సచివాలయాల్లో, అయా కార్యలయాల్లో జాతియపతకం ఎగురవేసారు. అనంతరం కాలనీలో మిఠాయిలు పంచిపెట్టారు. మండలంలో ఓ పండుగ వాతవరణ తలపించింది.



## ఎక్సైజ్ ఎస్సై రెహానాకు అవార్డు

: అభినందించిన పలువురు ప్రముఖులు



**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :**

కర్నూలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న సి రెహానా బేగంకు అవార్డు రావడం పై పలువురు అభినందనలు తెలియజేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా కర్నూలు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆమెకు ప్రశంసా అవార్డు అందించారు. గత 14 సంవత్సరాలుగా ఆమె ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్నారు. తాజాగా కర్నూలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ... ఆమె ఎన్నో చాలెంజింగ్ విధులు నిర్వహించారు. ముఖ్యంగా నాటసార స్థావరాలపై దాడులు చేయడం, తెలంగాణ మద్యం రవాణాకు చెక్ పెట్టడం తదితర పనుల్లో ఆమె తన ప్రతిభ చూపించారు. అంతేకాక తమ సిబ్బందికి స్ఫూర్తి కరంగా ఆమె విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఆమెను అవార్డుకు ఎంపిక చేశారు. ఆ మేరకు ఆమెకు అవార్డు వచ్చింది. రెహనాకు అవార్డు రావడం పై ఎక్సైజ్ శాఖలోని పలువురు అధికారులతో పాటు స్థానికులు అభినందనలు తెలియజేశారు. కర్నూలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## మేయర్ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కర్నూలు మున్సిపల్, జనవరి 26, ప్రభాతవార్తః**



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని నగర మేయర్ బి వై రామయ్య గణేష్ నగర్‌లోని తన క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మీకాంతరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు రూరల్, జనవరి 26, ప్రభాతవార్తః**



ప్రతిఒక్కరు రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని పంచలింగాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల, ఉర్దు పాఠశాల మరియు గ్రామ సచివాలయంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈవేడుకల్లో భాగంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు జాతీయ జెండాను అవిష్కరించారు. ఈసందరర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసిన ఆయన స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఎంపీ తెలిపారు. కార్య క్రమంలో గ్రామ టిడిపి నాయకులు అయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో మల్లన్న.. క్షేత్రం కిటకిటా..!

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి26, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసి భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసు కుంటూ సయనా ఏర్పాట్లపై భక్తులతో ముఖాముఖి సంబాషించారు.



# పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించిన.. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..!

**: అలరించిన సాంస్కృతిక నృత్యాలు, శకటాల ప్రదర్శన**

**ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాతో కలిసి మైదానంలో పెరేడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పెరేడ్ మైదానంలో వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మార్కెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, అన్ని శాఖల జిల్లాధికారులు, ఉద్యోగులు, పోలీసులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాభివృద్ధిపై గణతంత్ర సందేశమిస్తూ**





**నంద్యాల, జనవరి 26, ప్రభావార్తప్రతినిధి:**

నంద్యాల జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమానికి ఘనచరిత్ర కలిగివుందన్నారు. ఈ ప్రాంతంలో రేనాటి సూర్యచంద్రులుగా ఖ్యాతి గడించి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని, కఠినమైన కరువులో ఈప్రాంత ప్రజలను ఆదుకున్న అన్నదాత బుడ్డా వెంగళరెడ్డిని మనం స్మరించుకోవాలన్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 2024 జూన్ మాసం నుండి ఇప్పటివరకు ప్రజల నుండి వచ్చిన 8 వేల 216 అర్జీలలో 7 వేల106 సమస్యలను నాణ్యతగా పరిష్కరించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 489 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 3 వేల 633 విజ్ఞప్తులను రైతుల నుండి స్వీకరించి ఇప్పటివరకు 1483 అర్జీలను పరిష్కరించామని కలెక్టర్ వివరించారు.

గత 12 సంవత్సరాల నుండి నిషిద్ధ జాబితాలో వున్న వివాదాస్పద భూములను పరిష్కరించి 547 మంది భూబాధితులకు చెందిన 96.66 ఎకరాల భూములను పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో ఆరు అన్నా క్యాంటీన్లను ప్రారంభించి 5 రూపాయలకే రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్నామన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించాలన్నారు. 2024 రబీసీజన్ లో 1 లక్ష 75 వేల హెక్టార్ల సాధారణ పంటల సాగు విస్తీర్ణానికి గాను ఇప్పటివరకు 1 లక్ష 39 వేల హెక్టార్లలో రైతన్నలు వివిధ పంటలను సాగుచేశారన్నారు. ఈ రబీలో పంట రుణాల కింద 2 వేల 200 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 81 వేల 600 మంది రైతులకు 1500 కోట్ల రూపాయల పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం జరిగిందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని తీసుకొచ్చి జిల్లాలో 40 డ్రోన్ లను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందజేసామని కలెక్టర్ వివరించారు. 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుతో పాటు నూతనపంటలైన డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఉసిరి, అంజూర, జామ, అరటి నూతన వంగడాలను ప్రోత్సహించి పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. జల వనరుల రాజధాని అయిన శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగునీటి కాలువల ద్వారా గత ఖరీఫ్ లో 5 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించామన్నారు. ఈ రబీలో తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా 84 వేల ఎకరాలు, ఎస్సార్బీసీ ద్వారా లక్ష ఎకరాలు, కేసీ కెనాల్ కింద 90 వేల ఎకరాలు, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 11 వేల 150 ఎకరాలు, చిన్ననీటి చెరువుల ద్వారా 7 వేల 113 ఎకరాల ఆరుతడి పంటలకు వారబంధీ పద్ధతిన మార్చి నెలాఖరు వరకు సాగునీటిని అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 16 వేల 111 మందికి 91 కోట్ల 82 లక్షల రూపాయలను పంపిణీ చేసామన్నారు. మినీ గోకులాలు పథకం క్రింద 850 పశువుల షెడ్లకు గాను 276 మినీ గోకులాల షెడ్లను పూర్తి చేశామన్నారు.

• వివరాలు 2లో

## కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శకటానికి మూడవ స్థానం



**కర్నూల్ హాస్పిటల్ జనవరి 26 ప్రభాతవార్త:**

ఆదివారం కర్నూలు పోలీస్ పీరియడ్ గ్రౌండ్లో జరిగినటువంటి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు శకటాల ప్రదర్శనలో వైద్య ఆరోగ్యశాఖ శకటానికి మూడవ స్థానం లభించింది దీనికి సంబంధించి కలెక్టర్ పి రంజిత్ భాష మరియు జాయింట్ కలెక్టర్ బి నవ్య చేతుల మీదుగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శాంతి కల అభినందించడం జరిగినది అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో నలుగురికి ఉత్తమ సేవలు అందించినందుకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు వారిలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వై నాగప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ అరుణ్ అలాగే సీనియర్ అసిస్టెంట్ ఏ డి ఎస్ సంపత్ కుమార్ లకు లభించాయి ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారిని శాంత కల వారి స్టాల్ నందు ప్రశంసా పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరికి ఇందుకు సహకరించిన డాక్టర్లని స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్ ఇందుకు సహకరించిన అందరికీ అభినందనలు తెలియజేశారు

## కలెక్టరేట్లో జాతీయ పతాకరణ ఎగురవేసిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

**నంద్యాల, జనవరి 26, ప్రభావార్తప్రతినిధి:**



76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించిన తదనం తరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన మన రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, నాగభూషణం, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# డి.ఎస్.పి రామాంజి నాయక్ కు ఉత్తమ సేవా పురస్కారం

: జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందజేత

: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డీఎస్పీగా పురస్కారం



**ఆత్మకూరు జనవరి 26 ప్రభాతవార్త :** భారత 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఉత్తమ సేవ పురస్కారం లభించింది. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రం నంద్యాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా చేతులు మీదుగా డీఎస్పీ రామాంజి నాయక్ ఉత్తమ సేవా పురస్కారాన్ని పొందారు. విధి నిర్వహణలో భాగంగా ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ కు వచ్చిన ఆయన శ్రీశైల బ్రహ్మోత్సవాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన, కార్తీక మహోత్సవాలు, సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణతో పాటు ఇటీవల ఆత్మకూరు కేంద్రంలో జరిగిన తబ్లెగి ఇస్తేమా నిర్వహణలో ఎలాంటి శాంతి భద్రతలకు లోటు పాటు లేకుండా చేయడంతో డీఎస్పీ రామాంజి నాయక్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామాంజీ నాయక్ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి నేర నియంత్రణతో పాటు శాంతిభద్రతలను అదుపులో ఉంచినట్లు తెలిపారు. నందికొట్కూరు నియోజవర్గంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం హత్య కేసులో కీలకంగా వ్యవహరించినట్లు తెలిపారు. అనేక వివాదాలకు కారణమైన కేసులను సైతం సామరస్యంగా పరిష్కరించి.. ఇరు వర్గాలను శాంతి మార్గంలో నడిపించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అలాగే రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా హెల్మెట్ ధారణ పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి.. ట్రాఫిక్ నియంత్రణలతో పాటు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపినట్లు ఆయన తెలిపారు. పోలీస్ శాఖతో పోలీసులకు సత్సంబంధాలను మెరుగుపరిచి స్నేహ భావాన్ని పెంపొందించి ప్రజా పాలన, ఫ్రెండ్లీ పోలీసును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు డిఎస్పి రామాంజీ నాయక్ తెలిపారు. 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా అందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ కు ఉత్తమ సేవ పురస్కారం లభించడంపై ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు వెలువెత్తాయి.

# ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి

**పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు : ఆలూరు ఎమ్మెల్యే**

**చిప్పగిరి, జనవరి 26, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి బాధ్యతతో చదివి బాధ్యతాయుతంగా ఎదగాలని, పట్టుదలతో దేనినైనా సాధించవచ్చునని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత అధ్యక్షతన ఎంపిడిఓ అల్లాబకాష్ ఆద్వర్యంలో, చిప్పగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం లతీఫ్, గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ గోవిందరాజులు అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ ఆద్వర్యంలో, కెజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపల్ సౌజన్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హాజరై అధికారులతో మూడురంగుల జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ తాను ఇదే గ్రామంలో ఇదే నేలపై కింద కూర్చుని చదువుకొని ఎమ్మెల్యే నయ్యానని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మన గ్రామం నుండి మన జడ్పిహెచ్ పాఠశాల నుండి చదువుకొని ఎస్ఐలు, డిఎస్పిలు అయ్యారని ముున్ముందు ఐఏఎస్, ఐపిఎస్‌లు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపిస్తే మీరు సమయం వృధా చేయకుండ కష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకొనుటకు మంచి అవకాశం అన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండ విద్యపై దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతీఫ్, ఉపాధ్యాయులు మౌలాలిలు అంతకుముందు రాజ్యాంగ రూపకర్త దాదాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సమాజ సేవ కొరకు నడుంబిగించాలన్నారు. తల్లిదండ్రులు, ఊరు, వాడ, దేశం గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం చిప్పగిరి జువెలర్స్ ప్రతాప్ పాఠశాలకు పోడియం అవసరం కాగా స్పందించి విరాళంగా పోడియంలో అందచేసినట్లు హెచ్ఎం లతీఫ్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షిని, విద్యాకమిటీ చైర్మన్ కొక్క నాగరాజును, పోడియం విరాళదాత బంగారు సత్తన్నను ఉపాధ్యాయ బృందం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, ఎంపిటిసి ఎల్లంకి రజిని, సీనియర్ ఉపాధ్యాయులు మనోహర్ జాన్సన్, రామాంజనేయులు, టిప్పు సుల్తాన్, గోవర్ధన్, టిఎస్ శ్రీనివాసులు, నాగార్జున, నాగేంద్రప్ప, మౌలాలి, నయమే, జానకి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## సమాచార శాఖకు అవార్డులు డిడి జయమ్మకు అవార్డుపై అభినందనలు

**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని సమాచార శాఖలో పలువురికి ఈ సంవత్సరం అవార్డులు రావడం పై అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. గతంలో కన్నా ఈ ఏడాది రిపబ్లిక్ డే వేడుకలలో ఐ అండ్ పి ఆర్ శాఖకు మంచి గుర్తింపు లభించిందనే చర్చ జరుగుతోంది. ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ తో పాటు ఉద్యోగులు శ్రీకాంత్, దేవకాంత్, ఇఫ్తీకార్, మోహన్, నరసింహులు, వీరభద్రుడు లకు అవార్డులు వచ్చాయి. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ సమాచారం శాఖ ఎంతో కష్టపడి తమ విధులను నిర్వర్తిస్తుందని కొందరు పాత్రికేయులు తెలిపారు. సమాచార శాఖ అధికారులకు ఉద్యోగులకు అవార్డులు రావడం సంతోషకరమని వారు అన్నారు. ఇదే స్ఫూర్తితో ఆ శాఖ ముందుకు సాగి మరెన్నో అవార్డులు అందుకోవాలని జర్నలిస్ట్ నాయకులు తెలిపారు.



## బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బనగానపల్లె, జనవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి ఎస్.అబ్దుల్ రహిమాన్ పతాకావిష్కరణ గావించారు. బనగానపల్లె బార్ అసోసియేషన్ అధ్య క్ష, కార్యదర్శులు ఖాజా ఉసేన్, వెంకటేశం, కోర్టు కార్యాలయ సిబ్బంది ఆధ్వర యంలో జరిగిన ఈ కార్య క్రమంలో ముందుగా ఎస్ఐ దుగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మార్చ్‌ఫాస్ట్ అనంతరం జూనియర్ సివిల్ జడ్జి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో కోర్టు సీనియర్, జూనియర్ లాయర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డు పెన్షనర్స్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కర్నూలు అర్బన్, జనవరి 26, ప్రభాతవార్తః** రిటైర్డు పెన్షనర్స్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. ఈసందర బ్ంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాటా్లడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం ఈ గణతంత్ర దినోత్సవం అని కొనియాడారు. పెన్షనర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముందుగా విద్యార్థినుల కళా నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థినిలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ వారు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

- ఇల్లూరు కొత్తపేట హైస్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి26, ప్రభాతవార్త:** ఎందరో మహనీయుల ప్రాణత్యాగ ఫలితమే మనం ఈనాడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని అలాంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉంటుందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ము ందుగా బీసీ రాజారెడ్డి అక్కడికి చేరుకోగానే ఉపాధ్యాయులతోపాటు విదా ్యర్థిని, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి జో ్యతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి బీసీ రాజారెడ్డి మాట్లాడారు. మనం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఇంత స్వేచ్ఛగా జరుపుకుంటున్నామంటే దీని వెనకాల ఎంతో పెద్ద చరిత్ర ఉందన్నారు. అఖండ భారతదేశాన్ని ముక్కలుగా చీల్చి మొఘలు, బ్రిటిష్ వారు ఎన్నో వందల ఏళ్ల పరిపాలించి భారతీయులను బానిసలుగా చేర్చారన్నారు. ఎంతో మంది స్వాతంత్ర ్య సమరయోధులు, దేశభక్తులు పోరాటాలు చేసి ప్రాణాలర్పించి 1947వ సంవత్సరం భారతదేశానికి స్వాతం త్ర్యాన్ని తీసుకువచ్చారన్నారు. భారత రాజా ్యంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నమన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థిని, విద్యార్థులు తాము ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నామని చిన్నతనంగా భావిస్తున్నరన్నారు. అయితే గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారు ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివితే బాగా చదువు వస్తుందని గొప్పవారు అవుతారని అనుకోవడం అపోహ మాత్రమేనన్నారు. మనలో ప్రతిభ ఉంటే ఎక్కడైనా విజయం సాధించవచ్చన్నారు. ప్రతిఒక్క విద్యార్థి ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలు చేరుకోవచ్చన్నారు. నేటి ఆధునిక యుగంలో మానవ సంబంధాలు రోజు రోజుకు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు తమ తల్లిదండ్రులను గౌరవించాలని అవసాన దశలో వారిని అక్కున చేర్చుకుని బాగోగులు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పిల్లలు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, అవసరాల కోసం చేసే స్నేహం కాకుండా ఆపదలో ఆదుకునే ఒక స్నేహితుడిని సంపాదించుకున్న చాలన్నారు. నేటి పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్లకు బానిసలుగా మారారని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్‌రెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, కొత్తపేట సర్పంచ్ రమణ, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, ఎంపిటిసి బాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బనగానపల్లె, జనవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాయలంలో బనగానపల్లె పట్టణ అధ్యక్షులు సిద్దమోని యాదయ్య మరియు రూరల్ మండల అధ ్యక్షులు హరికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినత్సోవం సందర భ్ంగా ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి పాల్గొని జెండావిష ్కరించారు. ఈ సందర్భంగా బి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నమన్నారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి 1935కి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యంగ సభలో 1949 నవంబర్ 26న రాజా ్యంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్దతితోపాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దమ్మాల వెంకటసుబ్బయ్య, శివరామిరెడ్డి, నాగార్జునరెడ్డి, శివరామిరెడ్డి, మనోహర్, అలీజాన్, నారాయణరెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో రిపబ్లిక్ డే ఉత్సవాలు



**కర్నూలు విద్య. జనవరి 26, ప్రభాతవార్తః** 76వ రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. స్కూల్ ఏజిఎం రమేష్ అదేశాల మేరకు నిర్వహించిన గణతంత్ర దినోత ్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ముఖ్య అతిథిగా హాజరయి గణతంత్ర దినోత ్సవ ప్రాముఖ్యతను వివరించారు. జాతి పునాదులైన సమానత్వం, స్వేచ్ఛా, న్యాయం, సోదరభావం అనే నాలుగు స్థంబాలు మన దేశ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా నిర్మించడంలో భాగస్వామ్యం కావాలని యువతను కోరారు. వేడుకల్లో భాగంగా భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్, అజాద్, మహాత్మగాంధీ, డా.బిఆర్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీభాయి, జవహర్‌లాల్ నెహ్రూ వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధలు పాల్గొన్నారు.

## ఆలూరులో గణతంత్ర దినోత్సవం రోజున విచ్చలవిడిగా.. మాంసం విక్రయాలు

- చూసీచూడనట్లు వ్యవహరించిన సంబంధిత అధికారులు





**ఆలూరు రూరల్, జనవరి26, ప్రభాతవార్త:** ఆలూరులో గణతంత్ర దినోత్సవం రోజున విచ్చలవిడిగా మద్యం, మాంసం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు అటు వైపు కనె న్తి చూడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గణతంత్ర దినోత్సవం రోజున మాంసం, మద్యం విక్రయాలు జరపరాదని నిబంధనలు ఉన్నా కూడా అలాంటి నిబంధనలు ఆలూరులో వర్తించవన్న రీతిలో యథేచ్ఛగా మాంసం విక్రయాలు జరిగాయి. నిబంధనలు అమలు చేయాల్సిన సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇలా జరిగిందా లేదా అధికారులకు తెలిసే ఇలా జరిగిందా అని ఆలూరులో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా గణతంత్ర దినోత్సవం రోజున మద ్యం, మాంసం విక్రయాలు జరపకూడదన్న నిబంధనలు ఆయా వ్యాపారులు తుంగలో తొక్కి వారి వ్యాపారాలు యథేచ్ఛగా నిర్వహించుకున్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయి అవార్డు

- ఉత్తమ సేవలు కనబరిచినందుకు అవార్డు అందుకున్న సిసి బొగ్గుల సంగిపోగు నాగలక్ష్మి



**పెద్దకడుబూరు, జనవరి 26, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన బొగ్గుల సంగిపోగు నాగలక్ష్మి ఆదోని వెలుగు కార్యాలయంలో సిసిగా పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం కర్నూలు నగరం నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయి అవార్డు అందుకున్నారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన జిల్లా సంబంధిత అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాగా పనిచేసేందుకు అవకాశం ఉంటుందనన్నారు. అవార్డు తీసుకున్న సిసి నాగలక్ష్మికి ఆదోని ఏపిఎం వీరన్న, సిసిలు నరసింహులు, రవి, సౌజన్య, ప్రసన్న, అకౌంటెంట్ రాఘవేంద్రలు అభినందనలు తెలిపారు. అలాగే పెద్దకడుబూరు గ్రామానికి చెందిన పలువురు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## యోగాలో అవినాష్ శెట్టికి అవార్డు.. అభినందించిన జిల్లా కలెక్టర్ రంజిత్ భాష

**కర్నూలు, జనవరి 26, ప్రభాతవార్త :** యోగా మాస్టర్ అవినాష్ శెట్టికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రశంసా పత్రం అందించింది. ఆదివారం కర్నూలు పెరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జీల్లా కలెక్టర్ రంజిత్ బాషా అవినాష్ కు ప్రశంసా పత్రం అందించారు. 2012 లో జిల్లాలో యోగ శిక్షణా శిబిరాలు నిర్వహణను ఆయన ప్రారంభించారు. 12 సంవత్సరాలుగా యోగా రంగంలో ఆయన చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించింది. వందలాది మందికి యోగాలో శిక్షణ ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలో 100 మంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. 8 మంది అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. కరోనా సమయంలో వ్యాధి బారిన పడ్డ వారికి యోగా ద్వారా ట్రీట్మెంట్ ఇవ్వడంలో అవినాష్ శెట్టి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం జాతీయ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో యోగ కు మరింత ఆదరణ తీసుకువచ్చేందుకు కృషి, చేస్తానని ఈ సందర్భంగా అవినాష్ శెట్టి చెప్పారు.



# బీజేపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆదోనిటౌన్, జనవరి26, ప్రభాతవార్త;** స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్‌కృష్ణ, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజుగౌడ్‌లు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ నేడు రాజ్యాంగ రూపకర్త అయిన భారతరత్న అంబేద్కర్‌ని స్మరించుకోవాల్సిన రోజు అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గతంలో జరిగిన ఎన్నికల్లో సాక్షాత్తు అంబేద్కర్‌ని ఓడించేందుకు పన్నాగం పన్ని నేడు ఆయన వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 55 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో దేశంలో పేదరికం, నిరక్ష్యరాస్యత, నిరుద్యోగం, ఉగ్రవాదం విలయతాండవం చేశాయని గుర్తు చేశరు. గడిచిన పది సంవత్సరాల్లో ప్రధాన నరేంద్రమోదీ పరిపాలనలో 92 శాతం ఉగ్రవాదం తగ్గిందని, పేదరికంలోని ప్రజలు 25 కోట్లకు పైగా ప్రజానీకం బయటకు వచ్చారన్నారు. దేశం నేడు అభివృద్ధి బాటలో నడుస్తోందన్నారు. గడిచిన కొద్ది నెలల్లోనే ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే పార్థసారథి బాటుల వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రమాకాంత్, రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకేష్, బీజేపీ నార్త్ మండల అధ్యక్షులు మహాదేవ్, సెంట్రల్ మండలాధ్యక్షులు నాగార్జున, బీజేపీ మడలాధ్యక్షులు గోపీ, ఉషారాజ్, కౌన్సిలర్లు చిన్న, సురేష్, బీజేవైఎం నాయకులు అంజయ్, శివ, కాశీ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు హర్షణీయం

- మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి

**ఆలూరు, జనవరి 26, ప్రభాతవార్త**

దళిత జాతి సూర్యుడు, ప్రజాపోరాట యోధుడు, విప్లవ నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ఇవ్వడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ మాజీ ఆలూరు తాలుక అధ్యక్షులు, మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి అన్నారు. ఆదివారం చిన్నహ్యాట శేషగిరి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. పీడితుల గొంతుక, బహుజన యుద్ధనౌక, విప్లవ జ్యోతి మందకృష్ణ మాదిగ అని ఏబిసిడి వర్గీకరణపై నిరంతరం రాజీలేని పోరాటం చేసి బావి తరాలకు బాసటగా నిలిచారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలే ఆయువుగా వాటి సమాంతర సాధనకై మందకృష్ణ మాదిగ చేసిన ప్రతిపోరాటం కూడా జగతిని జాగృతం చేసి బహుజనులను ఏకం చేసే వజ్రాయుధమన్నారు. లక్ష డప్పు చప్పుళ్ల ఉద్యమం బహుజన వాదుల సమరనినాదంగా నిలిచిందన్నారు. మాలాంటి బహుజన పోరాట యోధులందరికి పోరాటం, స్ఫూర్తి ఆదర్శమని కొనియాడారు. ఈ కార ్యక్రమంలో తనయుడు అశోక్ ఉన్నారు.

